1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

ఆదివారం | మార్చి 10, 2024 | www.navatelangana.com

ఆసరా అయ్యింది.. ఆకలి తీర్చేదిగా లేదు

- స్టాఫ్,వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన 2017 వేతన సవరణ స్వాగతిస్తున్న ఇది కార్మికులకు ఆసరా అయ్యేదిగా ఉంది తప్ప ఆకలి తీర్చేదిగా లేదని స్టాఫ్ ,వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2021 వేతన సవరణపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఆర్టీసీ విలీనం ప్రక్రియ పై ఊసే లేదని, 2017 ఏరియల్స్ కార్మికుల రిటైర్మెంట్ సమయంలో ఇస్తామనదానిని పునరాలోచించాలన్నారు. ఉద్యోగ భద్రత, సర్వీస్ కండిషన్స్, యూనియన్ కార్యకలాపాల అనుమతి తదితర అంశాలపై ప్రభుత్వం మాట్లాడలేదన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరారు


ప్రెస్ అకాడమీ చైర్మెన్‌కు జర్నలిస్టుల సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కల్మకోలను శ్రీనివాస్ రెడ్డిని మండల కేంద్రంలో శనివారం సీనియర్ జర్నలిస్టులు ఎండి.సాదత్ అలి, శివశంకర్ పల్లెతిరుమల్ కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండా అమృత రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేము పోటీచేయం బాబోయ్..!



- పిలిచి టికెట్ ఇస్తామన్నా వద్దంటున్న నేతలు
- ఖర్చు పెట్టినా గెలవలేమనే భయం
- ఎంపీగా పోటీకి బీఆర్ఎస్ నేతల విముఖత
- మాజీ ఎమ్మెల్యేలపై కేసీఆర్ దృష్టి

ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు పోటీ పడి ముందుకొచ్చిన నాయకులు నేడు అదే పార్టీ నుండి పార్లమెంటు స్థానాలకు పోటీ చేసేందుకు పిలిచి టికెట్ ఇస్తామన్నా ముందుకు రావడం లేదు. మూడు నెలల్లో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు మారిన తీరుచూసుంటే పవర్ ఉన్నదానికి లేని దానికి ఎంత తేడా ఉందో ఇట్టే అర్థమవుతుంది. పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది గులాబీ నేతల్లో టెన్షన్ నెలకొంది. ఈనెల 13న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుండడంతో రాజకీయ వాతావరణం వేడెక్కనుంది. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక విషయంలో కాంగ్రెస్, బిజెపిలు దూకుడుగా ముందుకెళ్తుడడంతో అదే స్థాయిలో తాము కూడా ఉండాలని గులాబీ పార్టీ భావిస్తుంది.

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులోకి తీసుకొస్తూ గులాబీ నేతలను ఇరకాటంలో పెడుతుంది. దీంతో రాష్ట్రంలో బీఆర్ఎస్ గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది. పార్టీ ప్రాభల్యాన్ని నిలబెట్టుకునేందుకు కేసీఆర్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా క్యాడర్‌లో ధైర్యం నింపి కార్యకర్తలు జారిపోకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. దానిలో భాగంగా కృష్ణాజలాల రాష్ట్ర హక్కుపై నల్లగొండలో బహిరంగ సభ నిర్వహించారు. ఇప్పటికే పార్లమెంటు నియోజకవర్గం వారిగా ముఖ్య కార్యకర్తలతో సమావేశాలు జరిపి అభిప్రాయాలు సేకరించి ఎంపీ అభ్యర్థులను ఎంపిక చేయడంతో పాటు క్యాడర్లో నూతన ఉత్తేజం తీసుకొచ్చే యత్నం చేస్తున్నారు. కొన్ని స్థానాలకు అభ్యర్థులు ప్రకటించినప్పటికీ ఇప్పుడు ఆ అభ్యర్థులు పోటీ చేసేందుకు నిరాసక్తత చూపుతున్నారని ప్రచారం సాగుతోంది. ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా లేకపోయినప్పటికీ బలవంతంగా పోటీ చేయిస్తున్నారని ఇటీవల ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంలో నామా నాగేశ్వరరావు వాపోయారని తెలిసింది.

ఉమ్మడి జిల్లాలో రెండు స్థానాలకూ అభ్యర్థులు కరువు

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి పార్లమెంటు స్థానాలకు గులాబీ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువయ్యారు. ఈ రెండు నియోజకవర్గాల నుంచి ఏదో ఒక నియోజకవర్గ తరపున తాను పోటీ చేస్తానని ముందు నుంచి ప్రచారం చేసుకున్న శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి ఇప్పుడు పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం లేదని ప్రచారం నడుస్తుంది. అమిత్‌రెడ్డి ఎమ్మెల్యే టికెట్ కోసం తీవ్రప్రయత్నం చేశారు. కానీ దక్కలేదు. ప్రజలకు చేరువగా ఉండి సేవ చేయాలనే తలంపుతో ఉన్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. కానీ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం దక్కలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ నియోజకవర్గం స్థాయి ముఖ్య కార్యకర్తల సమావే శంలో తాను పోటీ చేస్తానని అవకాశం కల్పించాలని కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉండగా అందులో సూర్యాపేట నియోజకవర్గం ఒక్కటే గులాబీ పార్టీ చేతిలో ఉంది. మిగిలిన ఆరు నియోజకవర్గాలలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ గెలుపొందింది. ఈ విషయంలో ఇటీవల కేసీఆర్ మాజీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రి అభిప్రాయాలు సేకరించగా ఎక్కువ మంది ఎమ్మెల్యేలు అమిత్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించినట్లు సమాచారం. ప్రధానంగా మాజీమంత్రి వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తుంది. పైగా ఎన్నికలు ఖర్చు అభ్యర్థులే భరించాలని కేసీఆర్ సూచించటం, మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా గులాబీ పార్టీకి గ్రాఫ్ పడిపోవడం, ఈ నియోజకవర్గంలో తమ పార్టీకి ఎమ్మెల్యేలు లేకపోవడం, ఎన్నికల ఖర్చు సొంతంగానే పెట్టుకోవాలని చెప్పడంతో వీటిన్నన్నిటిని పరిగణలోకి తీసుకొని వెనకడుగు వేసినట్లు తెలుస్తుంది. దీనితో తాను పోటీ చేయబోననే విషయాన్ని కెసిఆర్ కు చెప్పినట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి తొలత టికెట్ కోసం ఆశించినప్పటికీ ప్రస్తుత పరిణామాలను దష్టిలో ఉంచుకొని తాను కూడా పోటీ చేయబోనని తేల్చి చెప్పినట్లు సమాచారం. నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థి లేక మాజీ ఎమ్మెల్యే పై అధిష్ఠానం దృష్టి పెట్టినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అందులో భాగంగా నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల కష్ణారెడ్డిని పోటీలో దింపాలని భావించినట్లు సమాచారం. అదేవిధంగా భువనగిరి నియోజకవర్గంలో ఇదే పరిస్థితి నెలకొనడంతో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని పోటీలో నిలబెట్టాలని అధిష్ఠానం ప్రాథమికంగా అంచనా కొచ్చినట్లు సమాచారం. వీళ్ళు కూడా పోటీలో ఉంటారా లేక తప్పుకుంటారా అనే సందిగ్ధం నెలకొంది. ఎన్నికల లోపు ఆర్థిక, ప్రజా బలం ఉన్న మరెవరైనా వస్తారా అని అనుమానాలు లేకపోలేదు.

మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి



నవతెలంగాణ- నల్లగొండ టౌన్

మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సఖీ కేంద్రం అధికారి మునగాల సునీత, మాజీ కౌన్సిలర్ ఎండి సలీం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని పెద్ద బండలో మహిళలకు సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడారు.మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలన్నారు. సమస్యలు వచ్చినప్పుడు కుంగిపోకుండా సావిత్రిబాయి పూలే లాంటి ఆదర్శమూర్తులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. జనయేత్రి ఫౌండేషన్ రాష్ట్ర సభ్యులు గాదె నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని రంగాలకు చెందిన 20 మంది మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాంతి మహిళా ఆశ్రమ నిర్వాహకురాలు పొడిచేటి పిచ్చమ్మ, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బొజ్జ సంధ్యారాణి, వేస్టేజ్ కంపెనీ డైమండ్ డైరెక్టర్ పాక దేవి, అంగన్వాడి టీచర్స్ నాగమ్మ రేణుక ఆర్ పి సైదమ్మ, అరుణ, నాగమ్మ, బోయపల్లి చంద్రమ్మ, మెడిశెట్టి లింగమ్మ, కత్తుల ఎంకమ్మ, దాసరి పద్మ,భక్తుల లక్ష్మమ్మ, సుక్క అరుణమ్మ అలివేలు, బచ్చలకూరి రాధాకృష్ణ, తెలకలపల్లి వెంకమ్మ, తెలకలపల్లి శ్రీను,బొజ్జ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే రూ.2లక్షల రుణమాఫీని అమలు చేయాలి

- మారోజు చంద్రమౌళి ఆశయాలు సాధిస్తాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల



నవతెలంగాణ-శాలిగౌరారం

రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.2లక్షల రుణ మాఫీని అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల మాజీ కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు మారోజు చంద్రమౌళి ఆశయాలు సాధించేందుకు నేటి యువత, సీపీఎం కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి చలకాని మల్లయ్య అధ్యక్షతన మారోజు చంద్రమౌళి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి చంద్రమౌళి అనేక పోరాటాలు చేశారన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడారని కొనియాడారు. నేటి ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే వరి ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటించాలని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు టి. జగన్, మక్కా బుచ్చి రాములు, కల్లూరి లింగయ్య, డెంకల లింగయ్య, బట్ట అవనిజ, రామచంద్రు, సైద్దుల శీను, నూనె గట్టయ్య, సిరిపంగి అంజి, చిర్రబోయిన సోమేశ్వర్, మారోజు శ్రీను పాల్గొన్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల ముందుచూపు లేకపోవడం వలన ఆ పంటలు ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని , పంటలెండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. శనివారం కనగల్లు మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎండిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేశారని తీరా పైరుకు నీరు లేక ఎండిపోవడం వల్ల తీవ్రంగా నష్టపోయారన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. 20 రోజుల ముందుగా శ్రీశైలం నీటిని విడుదల చేసి ఉంటే ఒక ఎకరా ఎండిపోయే పరిస్థితి లేదన్నారు. కనీసం చెరువులు, కుంటలు నింపే బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉన్న ఎన్నికలు ఓట్లు అధికారమనే అహంభావంతో రైతులను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి ప్రతి గ్రామంలో ఎండిన పంటలను అంచనా వేసి ఎకరానికి రూ.20 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ముట్టడించి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి, ఎండి.అక్రమ్ సుల్తానా, అంజిబాబు,తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలికి ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణానికి చెందిన మాడ్గ రజిత గతేడాది డిసెంబర్ 17వ తేదీన కొండమల్లేపల్లి నుంచి నాంపల్లికి వెళ్తుండగా తన సెల్ ఫోన్ పోయింది. బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోయిన సెల్ ఫోన్ పోలీసులు రికవరీ చేసి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై రామ్మూర్తి ఐడి పార్టీ సిబ్బంది హేము నాయక్ లు రజితకు ఫోను అప్పగించారు. ఈ సందర్భంగా రజిత తన పోయిన సెల్‌ఫోన్ రికవరీ చేసి ఇచ్చిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం, అగ్నిగుండాలు



నవతెలంగాణ-నల్లగొండటౌన్

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జిల్లా కేంద్రం పానగల్లులోని ఛాయా సోమేశ్వర ఆలయంలో శనివారం శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ గంట్ల అనంత రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య, సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. కల్యాణానికి వేల సంఖ్యలో భక్తులు వచ్చారు. అనంతరం దేవాలయంలో అగ్నిగుండాలు నిర్వహించారు. స్వామివారిని పల్లకి మోస్తూ భక్తులు అగ్ని గుండాలపై నడిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బురి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఎస్పీ శివరాంరెడ్డి, కౌన్సిలర్ బుర్రి రజిత యాదయ్య, ఆలయ మేనేజర్ యాదగిరి, భరత్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, కృష్ణమోహన్, హరిబాబు, సోమశేఖర్ గౌడ్, వెంకట్, శేఖర్ రెడ్డి, రుద్రసేన వాలంటీర్స్, ఆలయ అర్చకులు ఉదయ్ కుమార్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

వాడుబడుతున్న పండ్ల తోటలు

- నల్లగొండ జిల్లాలో అడుగంటిన భూగర్భ జలాలు
- బోర్లు వేస్తున్నా నీరు పడని పరిస్థితి
- చెరువులు నింపితే భూగర్భజలాలు పైకొస్తాయనే ఆశ

నల్లగొండ జిల్లాలో పండ్లతోటల రైతులకు నీటి సమస్య వెంటాడుతోంది. భూగర్భజలాల నీటిమట్టాలు రోజురోజుకీ పడిపోతుండటంతో వాటి ఆధారంగా సాగు చేసిన బత్తాయి, నిమ్మతోటలకు తీవ్ర నీటికొరత ఏర్పడింది.



నవతెలంగాణ -నల్లగొండ టౌన్

జిల్లావ్యాప్తంగా సుమారు 60వేల ఎకరాల్లో బత్తాయి, మరో 12 వేల ఎకరాల్లో వేసిన నిమ్మతోటలు నీరందక వాడిపోతున్నాయి. తోటలను కాపాడుకోవాలనే ఆశతో రైతులు బోర్లు వేస్తున్నారు. .జిల్లాలో గతేడాది 5.27 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు ఈసారి 8.68 మీటర్ల లోతుకు పడిపోయాయి. గతేడాదితో పోల్చితే ఈసారి 3.40 మీటర్ల లోతుకు పోయాయి. నాన్ ఆయకట్టు ప్రాంతాలైన నల్లగొండ, దేవరకొండ డివిజన్లతో పాటు, మిర్యాలగూడ డివిజన్‌లోని మెట్ట ప్రాంతాల్లో ఈ కరువు పరిస్థితి కనిపిస్తోంది. జిల్లాలోని మెట్ట ప్రాంతాల్లో దాదాపు 300 నుంచి 500 అడుగుల లోతువరకు బోర్లు వేసినా నీళ్లు పడడంలేదు. పండ్ల తోటలను సంరక్షించుకునేందుకు రైతులు ఒక్కొక్కరు 10, 20 వరకు బోర్లు వేస్తూ ఆర్థికంగా మరింత దెబ్బతింటున్న పరిస్థితి నెలకొంది. ఇదే పరిస్థితి కొనసాగితే జిల్లావ్యాప్తంగా బత్తాయి, నిమ్మ రైతులు సుమారు రూ.180 నుంచి రూ. 200 కోట్ల వరకు నష్టపోవాల్సి వస్తుందని చెబుతున్నారు. చెట్లు కూడా ఎండిపోతే మరింత నష్టపోవాల్సి ఉంటుందని, 10, 15 ఏళ్ల పాటు చేసిన శ్రమంతా వృథా అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఏఎమ్మార్పీ, వరద కాల్వల ద్వారా వీలైనన్ని చెరువులను నీటితో నింపితే భూగర్భజలాలు అందుబాటులోకి వస్తాయని, తద్వారా పంట నష్టపోయినా.. తోటలైనా దక్కుతాయని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

సత్వరమే ప్రభుత్వం ఆదుకోవాలి

ఈఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పండ్ల తోటలకు తెగుళ్లు వ్యాపించాయి. ఎన్నో మందులను పిచికారి చేసిన లాభం లేకపోయింది. పెట్టుబడులు పెరుగుతున్నాయి కానీ తెగుళ్లను నియంత్రించ లేక పోతున్నామని రైతులు అంటున్నారు. కండ్ల ముందే తోటలు నిలువునా ఎండి పోతుండటంతో రైతులు తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారు. ప్రస్తుతం కాయకు ఉన్న ధరల ప్రకారం ఎకరానికి రూ.20వేల ఆదాయం కూడా లేకపోవడంతో రైతులు నష్టాలపాలయ్యారు. అధిక ఉష్ణోగ్రత, గాలిలో తేమ, అకాల వర్షాలతో తోటలు దెబ్బతింటున్నాయి. నష్టపోయిన తోటలకు పరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని నోముల గ్రామానికి చెందిన బొంతశేఖర్ అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం తెలంగాణ వడ్డెర చారిటబుల్ ట్రస్ట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండుగల సైదులు ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. దండుగల సైదులు రూ.10 వేలు, నోముల గ్రామ మాజీ సర్పంచ్ కుంచం రమణమ్మ సోమయ్య రూ .5 వేలు కలిపి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అలకుంట బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగదిండ్ల అంజయ్య, జిల్లా వైస్ చైర్మన్ అలకుంట ఉపేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి రాజేష్, జిల్లా కార్యదర్శి కొడదల లక్ష్మణ్, సూర్యాపేట మండల ప్రధాన కార్యదర్శి కొడదల అశోక్, నాయకులు కుంచం గోపి, ఆలకుంట్ల ఆంజనేయులు, సైదులు, కుంచం అశోక్, కొడదల శేఖర్ పాల్గొన్నారు.

'మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి'

నవతెలంగాణ-తుంగతుర్తి

నేటి పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ నీలారాణి అన్నారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా కళాశాలలో పనిచేస్తున్న తోటి బోధన,బోధనేతర మహిళా సిబ్బందికి శాలువాతో ఆత్మీయ సన్మానం చేసి మాట్లాడారు. ఈ మేరకు సమాజంలో పురుషులతో సమానంగా స్త్రీలు ముందుకెళ్లడం జరుగుతుందని, సామాజిక, ఆర్థిక, రాజకీయపరంగా మహిళలు అన్ని రంగాల్లో దూసుకెల్లడం హర్షించదగ్గ విషయం అన్నారు. స్త్రీలు ఎక్కడైతే పూజింపబడతారో అక్కడ దేవతలు ప్రత్యక్షమవుతారు అనేది సత్యమన్నారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బింగి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, రవి, జోగ్య, ధర్మ, బిచ్య, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

గృహ లక్ష్మీ పథకంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాదఉత్తంకుమార్‌రెడ్డికి పట్టణంలోని జర్నలిస్ట్ సంఘం యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు.పట్టణ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద జర్నలిస్టులకు మంజూరు చేసిన ఇండ్ల స్థలాల్లో ఇల్లు నిర్మించుకోవడానికి గృహలక్ష్మీ పథకంలో భాగంగా రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో పలువురు జర్నలిస్టులు ఉన్నారు.





నూతన కోర్టు భవన నిర్మాణానికి ఐదెకరాల స్థలం కేటాయించాలని మంత్రి ఆదేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో నూతన కోర్టు భవనానికి న్యాయమూర్తుల నివాసాలకు 5 ఎకరాల స్థలం కేటాయించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి, న్యాయవాదుల విజ్ఞప్తి మేరకు పట్టణంలో అనుకూలమైన ప్రభుత్వ భూమిని నూతన కోర్టుభవన నిర్మాణానికి 5 ఎకరాల స్థలం కేటా యించాలని కలెక్టర్ వెంకట్రావుకు భారీ నీటిపారుదల శాఖ పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాదఉత్తంకుమార్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారు.ఇక్కడ ఏడీజే కోర్టు కూడా మంజూరైనందున న్యాయ సంబంధమైన కార్యకలాపాలు పెరిగాయన్నారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును న్యాయవాదుల పాత్ర కీలకమన్నారు.ఈ ప్రాంతంలో తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా పని చేయడంతో న్యాయవాదులతో సంబంధం బాంధవ్యాలు కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు.సమాజాన్ని ప్రభావితం చేయగలిగిన శక్తి న్యాయవాదులకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబనగర్ జిల్లా వినియోగదారులఫోరం న్యాయమూర్తి నారపరాజు అనురాధ శ్రీనివాసరావు,అధికార ప్రతినిధులు కాల్వ శ్రీనివాస్ ,నారపరాజు శ్రీనివాసరావు,నెట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, దీపిక,ప్రదీప్తి, కోలా రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను ఖండించిన టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉద్యోగ,ఉపాధ్యాయులపై మాజీ ఆర్థికమంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను టీఎస్‌యూటీఎఫ్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి నాయిని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగులు ఏనాడూ ఒకటో తేదీన జీతాలు అందుకోలేదని వేతనాలు అందే వరకు 2 నుండి 15వ తేదీ వరకు పట్టేదన్నారు.రైతుబంధు విడుదల చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏసీలో ఉండే ఉద్యోగులకు వేతనాలు ఇచ్చారని చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు.ఏసీలో ఏ ఉద్యోగ ఉపాధ్యాయులు పనిచేయడం లేదన్నారు. ఏ పాఠశాలలకు.. ఏ కార్యాలయాలకు ఏసీలు ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సదుపాయం లేని పాఠశాలలు వందల సంఖ్యలో ఉన్నాయని గుర్తు చేశారు. రైతులను ఉద్యోగులను వేరు చేసేందుకు రాజకీయ లబ్ధికోసం మాజీ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు.వెంటనే ఉద్యోగులకు మాజీ మంత్రి క్షమాపణలు చెప్పాలని కోరారు. రైతులంటే ఉద్యోగస్తులకు ఎంతో గౌరవమని, రైతుల వెంట ఉద్యోగస్తులు ఉంటారని వ్యాఖ్యానించారు.



మహిళలకు ఆటల పోటీలు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంవీ ఫౌండేషన్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళలకీ కబడ్డీ, తాడు, కుర్చీ,ఆటల పోటీలు నిర్వహించారు.ఆటలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు పంచాయతీ కార్యదర్శి సుధాకర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల ఇంచార్జ్ ఉత్సవాయి లలిత, పద్మ ,అనిత, నాగలక్ష్మి, సునంద, మంజుల, శిరీష, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



'యువత కాంట్రాక్టు పనుల్లో రాణించాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

యువత కాంట్రాక్టు పనుల్లో కూడా రాణించాలని ఎంపీపీ మల్లెలరాణి బ్రహ్మయ్య అన్నారు.శనివారం మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలో స్పెషల్ డెవలప్‌మెంట్ ఎస్‌డీఎఫ్ నిధులు మూడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కాంట్రాక్టు పనిని గ్రామానికి చెందిన బాలెబోయిన వీరబాబుకు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఎమ్మెల్యే ఉత్తంపద్మావతిరెడ్డి యువతకును కాంట్రాక్టు పనులలో కూడా రాణించే విధంగా ప్రోత్సహించడం మంచి శుభపరిణామమన్నారు.మంత్రి ఉత్తమ్ దంపతుల సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల్లోనూ మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాపుగల్లు పీఏసీఎస్ చైర్మెన్ నంబూరు సూర్యం, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు తుమాటి వరప్రసాద్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరువెంకటాచారి, గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రామారావు, వున్నం హనుమంతరావు, ముత్తవరపు వీరయ్య కొవ్వూరి నర్సింహారావు, బాలెబోయినరాజు, జిల్లావేణు, జిల్లా బోసు, చెరుకుపల్లి సీతారాములు, జిల్లేపల్లి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తాం

- ముస్లింల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం
- మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలో నూతనంగా రూ.2కోట్లతో నిర్మాణం చేపట్టే ఈద్గా, రూ.3కోట్లతో నిర్మాణం చేపట్టే ప్రదేశాలను పరిశీలించారు.స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు మతపెద్దలతో సమీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చేసిందేమీ లేదని ఆరోపించారు.షాదీఖాన పేదముస్లిములకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి నిధులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరు స్తుందన్నారు. ఈసందర్భంగా ముస్లిం మైనార్టీలు మంత్రి ఉత్తమ్‌ను ఘనంగా సన్మానించారు.మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఆర్డీవో సీహెచ్.సూర్యనారాయణ, ఎర్నేని వెంకటరత్నంబాబు,ముత్తవరపు పాండురంగారావు, స్థానిక కౌన్సిలర్ షేక్‌మదార్, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, అల్తాఫ్ హుస్సేన్, ముస్లిం మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



ఫిట్ ఇండియా రాష్ట్ర స్థాయి క్విజ్‌కు ఎంపికైన తేజ విద్యాలయ విద్యార్థులు

- గెలిస్తే రూ.3.5 కోట్ల ప్రైజ్‌మనీ

నవతెలంగాణ-కోదాడరూరల్

ఫిట్‌ఇండియా రాష్ట్ర స్థాయి క్విజ్‌కు పట్టణంలోని కొమరబండ గ్రామంలోని తేజ విద్యాలయ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమాదేవి సోమిరెడ్డి ఓ ప్రకటనలు శనివారం తెలియజేశారు. కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా మంత్రిత్వ శాఖ, భారత క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 2021 సంవత్సరం నుంచి ఫిట్ ఇండియా క్విజ్ పేరున క్విజ్ నిర్వహిస్తున్నారు. పాఠశాల స్థాయిలో ఆటలు, వ్యాయామం, ఆరోగ్యం మీద అవగాహన కల్పించేందుకు ఫిట్ ఇండియా క్రీడా క్విజ్‌ను నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా డిశంబర్ 2023 లో ప్రిలిమినరి స్థాయి క్విజ్ నిర్వహించడం జరిగింది.ఆ ఫలితాలను శనివారం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం నుండి (8) పాఠశాలల జట్లు రాష్ట్రస్థాయి సెమీ ఫైనల్స్‌కు ఎంపికయ్యారు. తేజ విద్యాలయ, కోదాడ విద్యార్థులు పదవ తరగతి చదువుతున్న పల్లా హృతిక్ కు(2)వ ర్యాంకు, నైన్త్ క్లాస్ చదువుతున్న నవీన్ కుమార్ విద్యార్థి (4)వ ర్యాంకు సాధించటం జరిగింది. వీరికి ఎప్రిల్ నందు తదుపరి రాష్ట్ర స్థాయి , దేశీయ స్థాయి పోటీలు జరుగుతాయి. ఈక్విజ్‌లో విజేతలుగా నిలిచిన వారికి 3.5 కోట్ల బహుమతిని అందించటం జరుగుతుంది. 2021 లో మొదటి సారిగా నిర్వహించిన ఫిట్ ఇండియా క్విజ్ లో తేజ విద్యాలయ పాఠశాల విద్యార్థులు రాణించారని, ఈ సారి కూడా గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎంపిక కావడం చాలా సంతోషమని ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి చెప్పడం జరిగింది.



సివిల్ సర్వీస్ సాధించడమే లక్ష్యం

పల్లా హృతిక్

నేను 5వ తరగతి నుంచి తేజ విద్యాలయంలో చేరాను , ఇప్పుడు 10వ తరగతి చదువుతున్నాను. మాది ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలం హస్నాబాద్. మా అమ్మా, నాన్న వ్యవసాయ కూలీలు. నా అభిరుచులు క్విజ్ లో పాల్గొనడం,వాలీబాల్ ఆడడం. నేను 2022 లో భారతీయ నౌకాదళ క్విజ్‌కు ఎంపికయ్యాను.2023 లో హర్షా భోగ్లే అల్టిమేట్ స్పోర్ట్స్ క్విజ్ కు ఎంపికయ్యాను.సివిల్ సర్వీస్ సాధించడమే నాలక్ష్యం.

కంప్యూటర్ ల్యాబ్‌ను ఉపయోగించుకున్నా

నవీన్‌కుమార్


నేను 9వ తరగతి చదువుతున్నాను. ఇక్కడ 6వ తరగతిలో చేరాను. మానాన్న గారు ఎక్సైజ్ డిపార్టుమెంటులో కానిస్టేబుల్.నా అభిరుచి క్విజ్‌లలో పాల్గొనడం, ఫుట్‌బాల్ ఆడడం. 2023లో యూ జీనియస్ క్విజ్‌లో గెలిచాను.స్పోర్ట్స్ క్విజ్ లంటే చాలా ఇష్టం.ఈ క్విజ్ కోసం గ్రంథాలయ పుస్తకాలు, కంప్యూటర్ ల్యాబ్‌ను బాగా ఉపయోగించుకున్నా.

ముగిసిన ధరణి ప్రత్యేక డ్రైవ్

- 65 అపరిష్కృత దరఖాస్తుల ఫీల్డ్ విచారణ పెండింగ్
- నిరంతర ప్రక్రియన్న తహసీల్దార్ మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎన్నికల సమయంలో ధరణి అంశాన్ని కాంగ్రెస్ పదే పదే ప్రస్తావిస్తూ.. తాము అధికారంలోకి వస్తే ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై రేవంత్ సర్కారు దృష్టిసారించింది. ఇందుకోసం మార్చి 1 (శుక్రవారం) నుంచి 9వ తేదీ (శనివారం) వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్న 305 పెండింగ్ దరఖాస్తులు ఉండగా ప్రతి దరఖాస్తుకు సంబంధించి అధికారులు మూడు టీంలుగా క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తుదారులతో చర్చించి సమస్యలు తెలుసుకుని, పరిష్కరించేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించి, రెవెన్యూ రికార్డులను పరిశీలించారు.రికార్డులకు ప్రామాణికంగా భావించే కాస్రా, పహాణీ,చౌపస్లా, సేత్వార్ రికార్డులు, ఆన్‌లైన్‌లోని ధరణి రికార్డులను పోల్చి చూస్తూ దరఖాస్తులను అనుమతించే విషయమై నివేదికలు తయారుచేశారు. నేటితో గడువు ముగిసినా స్పెషల్ డ్రైవ్ నిరంతరం కొనసాగుతుందని తహసీల్దార్ మండడి మహేందర్‌రెడ్డి తెలిపారు. 305 దరఖాస్తులకుగాను 230 పైగా డెస్క్ వర్క్ (దస్త్రాల స్థాయిలో) పూర్తి చేశారని, 65 పైగా ఫీల్డ్‌విచారణ ప్రక్రియ మాత్రమే పెండింగ్ ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి లాలు, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఆర్ఐలు దైద స్వప్న, సుందరి మట్టయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు శివ, సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమాజాన్ని మార్చగల శక్తి మహిళలకే ఉంటుంది



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

సమాజంలో మహిళలు చదువుకుంటే వారి కుటుంబమార్పుతో పాటు వ్యవస్థను మార్చగల శక్తి సామర్థ్యాలు ఉంటాయని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పూలన్ అన్నారు. పాత సూర్యాపేట గ్రామంలో ప్రగతిశీల మహిళాసంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా సభ సామ ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూలన్ పాల్గొని మాట్లాడారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 ప్రకటించి నేటికీ 114 ఏండ్లైందన్నారు.మహిళలపై సాగుతున్న శ్రమదోపిడీకి వ్యతిరేకంగా, మెరుగైన పరిస్థితుల కోసం, కనీస సౌకర్యాల కోసం, మీటింగ్ పెట్టుకునే హక్కు కోసం, పురుషులతో సమానం యూనియన్లో తమకి కూడా భాగస్వామ్యం కల్పించాలని, ఓటు హక్కు కావాలని నినదిస్తూ మహిళా కార్మికులు మహత్తర పోరాటాలు చేశారన్నారు.అంతేగాకుండా అంతర్జాతీయ మహిళాదినం అంటే సంబురాలు, ఉత్సవాలు జరుపుకోవడం కాదని ముగ్గుల పోటీలు అంత కంటే కాదు, మార్చి 8 అంటే మహిళల ధిక్కారపతాకమన్నారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ,అంగన్‌వాడీ టీచర్ సైదమ్మ టీపీటీఎఫ్ జిల్లా నాయకులు శుభాన్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి, రేణుక, శైలజ, మమత, పున్నమ్మ, లక్ష్మమ్మ, పద్మ హైమవతి, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా శివ పార్వతుల కల్యాణం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పిల్లలమర్రిలో శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా జరిగింది.శనివారం తెల్లవరుజామున మహాదేవ నామేశ్వరాలయం నుండి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఎరకేశ్వరాలయం వరకు మహిళల కోలాటం డీజే చప్పుళ్లతో యువకుల నృత్యాల నడుమ ఉత్సహంగా తీసుకువచ్చారు.మధ్యలో సంప్రదాయబద్ధంగా ఎదుర్కోలు నిర్వహించారు.అర్చకులు పులి హరిప్రసాద్‌శర్మ, మునగలేటి సంతోష్‌శర్మ శాస్త్రోక్తంగా చేశారు.లోకకల్యాణం కోసం ప్రతి ఏటా కల్యాణఘట్టాలను భక్తులకు వివరించారు. అనంతరం స్వామి వార్లను గ్రామపురవీధుల్లో ఊరేగించారు.పట్టణానికి సమీపంలో చారిత్రక శివాలయంలో జాగరణ చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మెన్ కోట్ల సైదులు, డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.





సూర్యాపేటలో..

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండలపరిధిలోని ఎండ్లపల్లి గ్రామంలో శ్రీ పార్వతీ సమేత స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో మూడు రోజులుగా లింగాయత్ లింగ బలిజ పూజారుల ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రుద్రాభిషేకాలతో పాటు, పార్వతి పరమేశ్వరుల కళ్యాణంఅంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం నంది వాహనంపై పార్వతి పరమేశ్వరుల శావా కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులకు శ్రీ కంఠమహేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎండ్లపల్లి మాజీ సర్పంచ్ దండి సుగుణమ్మ, బ్లాక్ కాంగ్రెస్ సూర్యాపేటఅధ్యక్షుడు దండి రమేష్, ఎంపీటీసీ కుంట్ల సరిత అనంత్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు,పూజారులు మూల వీరయ్య,రమేష్, బత్తుల మల్లికార్జున్, విఠలప్ప పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండలపరిధిలోని నాగులపహాడ్ గ్రామంలోని శ్రీ త్రికుటేశ్వర దేవాలయంలో మూడు రోజులుగా శివరాత్రి సందర్భంగా కొనసాగుతున్న జాతరకు వచ్చిన భక్తులకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్ఏ జగదీశ్‌రెడ్డి సహకారంతో ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ నెమ్మాది భిక్షం ప్రారంభించారు. అంతకు ముందు దేవాలయంలో ఆయన ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ నాతాలజానకిరాంరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్, మండలఅధ్యక్షులు దొంగరి యుగందర్, ఉపాధ్యక్షులు కొండ జానకిరాములు, మాజీ చైర్మెన్లు సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, సంకరమద్ది శ్రవణ్‌రెడ్డి, ఒగ్గు సతీష్, గ్రామస్తులు రాయి రమేష్, గాజుల నాగరాజు, రాఘవరెడ్డి,పాల్గొన్నారు.



చిలుకూరులో..

చిలుకూరు : అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ తమనబోయిన శంకర్ అన్నారు.మండలంలోని నారాయణపురం గ్రామంలో శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.దాతలుగా నారాయణపురం గ్రామానికి చెందిన బూర నర్సింహారావు, బూర వెంకటనారాయణ, బూర లక్ష్మీనారాయణ బ్రదర్స్ వెయ్యి మందికి అన్నదానం నిర్వహించడం గొప్ప విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండల శైలజ, చినమట్టయ్య గ్రామ పెద్దలు, అన్ని పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



'బహుజన రాజ్యాధికారమే బహుజన మహాసభ లక్ష్యం'

నవతెలంగాణ-సూర్యాపేట

బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజన మహాసభ పనిచేస్తుందని బహుజన మహాసభ రాష్ట్ర కన్వీనర్ ఎర్ర జాన్సన్ మాదిగ తెలిపారు. శనివారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.పట్టణంలోని పబ్లిక్‌క్లబ్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగే రాష్ట్ర ప్రథమమహాసభకు వేలాదిగా ప్రజలు,ప్రజాస్వామికవాదులు, బహుజన వాదులను తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో రోజురోజుకు పెచ్చరిల్లుతున్న మతోన్మాద ఫాసిజాన్ని నిలువరించాలంటే హిందూ అగ్రకుల కౌటిలరాజ్యాన్ని కూల్చాలన్నారు.సభకు ముఖ్యఅతిథులుగా తెలంగాణ పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క,ప్రొఫెసర్ చింతకింది కాశీం, గూడూరు సీతా మహాలక్ష్మి,కె.పర్వతాలు, చలకాని వెంకట్ యాదవ్, సాదుమాల్యాద్రి తదితరులు హాజరవుతున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు బత్తులవెంకన్న, నారబోయిన వెంకట్‌యాదవ్, వెంకన్న పాల్గొన్నారు.

'రూ.500లకే నేరుగా గ్యాస్ సిలిండర్ అందించాలి'

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న గ్యాస్ సిలిండర్ నేరుగా రూ.500లకే అందించాలని బీఆర్ఎస్ మండల నాయకులు గుద్దేటి చినవెంకన్న కోరారు. శనివారం బండమీది చందుపట్ల గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.లబ్దిదారులు ముందుగా డబ్బులు చెల్లించి గ్యాస్ సిలిండర్ తీసుకొంటే, ఆ తర్వాత వారి ఖాతాలలో డబ్బులు చేస్తామనడం సరికాదన్నారు.



అనాథాశ్రమానికి ఫోల్డింగ్ బెడ్ బహూకరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం దాత ఏ టు జెడ్ ఫర్నిచర్స్ యజమాని జయిని వీరప్రసాద్ ప్రసన్న మాతృమూర్తి జయిని ఉపేంద్రమ్మ జ్ఞాపకార్థం సీతారాంపురం ప్రేమసదనం అనాథ వృద్ధ శరణాలయంలో సుమారు 20వేల రూపాయల విలువ కలిగిన ఫోల్డింగ్, ఆశ్రమంలోని మహిళలకు బట్టలు, జీరా రైస్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మండడి పద్మారెడ్డి, కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, మాజీ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, మాజీ కార్యదర్శి ఐత శ్రీనివాస్, ఆశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు రామన్నపేటలో ఎమ్మెల్యే వేముల వీరేశం పర్యటన

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 10న స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేయనున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తుర్కపల్లి గ్రామం నుండి సూరారం, బాచుప్పల, ఎన్నారం, పల్లివాడ, మునిపంపుల, దుబ్బాక, నీర్నేముల, లక్ష్మాపురం, కొత్తగూడెం, బోగారం గ్రామాలలో సీసీ రోడ్లు ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు పేర్కొన్నారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మహిళా అధ్యక్షురాలి ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని గోకారంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం (పెద్దమ్మ తల్లి పాలక మండలి)మహిళా కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నూకల స్వాతి, ఉపాధ్యక్షురాలిగా బుంగపట్ల నాగమణి, కార్యదర్శిగా నూకల కావ్య, కార్యవర్గ సభ్యులుగా కట్ట ప్రమీల,రొయ్యల కావ్య, మెడగోని మారెమ్మ రొయ్యల అంజమ్మ, కట్ట లావణ్య, కట్ట అండాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన నూతి చలపతి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చట్టాలపై పౌర సమాజం అవగాహన కలిగి ఉండాలి

- మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి



ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక ప్రగతి నిధి చట్టం పట్ల పౌర సమాజం పూర్తి అవగాహన కలిగిఉండాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సిటిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎన్నిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత గిరిజనుల రక్షణ చట్టాలు , సంక్షేమ, అభివృద్ధి చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం జరగాల్సిన అవసరం ఉన్నదన్నారు.దేశవ్యాప్తంగా ప్రజలను సంఘటిత పరిచి చైతన్యం చేయవలసిన బాధ్యత పౌర సమాజంపై ఉన్నదన్నారు. ఇందుకోసం కృషి చేస్తున్న దళిత సంఘాలకు అభినం దనలు తెలిపారు. బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో సిటీజన్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆవిర్భావం జరగడం నూతన కమిటీ ఎన్నుకోవడం మంచి పరిణామమన్నారు. డీబీఎస్ యూ జిల్లా కార్యదర్శి సురుపంగ శివలింగం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో దళిత గిరిజన విశ్రాంత ఉద్యోగులు, అడ్వకేట్ లు, జర్నలిస్టులు, దళిత గిరిజన నాయకులు పాల్గొన్నారు.

నూతన కమిటీ

అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా బట్టు రామ చంద్రయ్య, బర్రె జహంగీర్, దొనకొండ రాములు, కన్వీనర్ గా దర్గాయి నర్సింగరావు, కో ఆర్డినేటర్గా బండారు రవివర్దన్, కో కన్వీనర్లుగా కలకుంట్ల జయ, జి. శంకర్, బూడిద శ్రీహరి సభ్యులుగా హీరాలాల్, భాస్కర్ నాయక్, అన్నంపట్ల కృష్ణ, వద్దిగల దాసు, కె. లలిత, బర్రె నగేష్, కృష్ణ, స్వామిలను ఎన్నుకున్నారు.

11న హైదరాబాద్ వక్ఫ్ బోర్డు కార్యాలయం ఎదుట నిరసన

- వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కో కన్వీనర్ షేక్ హమీద్ పాష

నవతెలంగాణ-భువనగిరి



వక్ఫ్‌బోర్డు పరిరక్షణ కోసం ఈ నెల11న హైదరాబాద్‌లోని వక్ఫ్ బోర్డు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ కమిటీ జిల్లా కోకన్వీనర్ షేక్ హమీద్ పాషా తెలిపారు. శనివారం పట్టణంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని భూముల కబ్జాలపై వివరించి భూములను కాపాడాలని కోరుతామని తెలిపారు. వక్ఫ్ భూములు అన్యాక్రాంతమైతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు వ,క్ఫ్ బోర్డు అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. స్థానికంగా ఉన్నే ముస్లింలు ఈ బాధ్యతలు తీసుకోవాలని కబ్జాలను అడ్డుకోవాలన్నారు. సమాజంలోని పేద ముస్లింల అభివృద్ధి కోసం సామూహిక అవసరాలకు ఉపయోగపడేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా నాయకులు ఏస్తే కే, ఎండి యూసుఫ్, కొలుపుల వివేకానంద్ ,అబ్దుల్ రెహమాన్, ఎండి.జలాల్ పాల్గొన్నారు.

కక్కిరేణిలో నారి శక్తి ఫిట్నెస్ రన్

నవతెలంగాణ-రామన్నపేట



అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని కక్కిరేణి గ్రామంలో శనివారం నారీ శక్తి ఫిట్నెస్ రన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువజన కేంద్రం జిల్లా వాలంటర్ కంబాలపల్లి సంపత్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించుటకు నారీ శక్తి ఫిట్నెస్ రన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. పరుగు పందెంలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశామన్నారు. సామాజిక కార్యకర్త వేముల సైదులు మాట్లాడుతూ ప్రకృతికి రూపం, సృష్టికి మూలం మహిళలేనని అక్షరం నుండి అంతరిక్షం వరకు అన్ని రంగాల్లో ప్రగతి పదంలో ముందుకు నడుస్తూ సామాజికంగా ఆర్థికంగా, విద్య, వైద్య క్రీడా రంగాలలోతోపాటు వివిధ ఉన్నత స్థాయిలో సంపూర్ణ మహిళా సాధికార దిశగా మహిళలను ప్రోత్సహించుటకు గ్రామాల్లో అనేక బహుమక కార్యక్రమాలు నిర్వహించుటకు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బెలీద సంపత్, ఈదులకంటి శివకుమార్, సింగారం శ్రీనివాస్, మహిళలు బుర్ర మంగ, పిట్టల వసంత, కన్నెబోయిన లక్ష్మి, చిల్ల దేవయాని, తిరుగుడు వరమ్మ మంగమ్మ, సునీత, లక్ష్మీ, ప్రభావతి, అంజమ్మ, పద్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో సుఖ ప్రసవం - కవల పిల్లలు జననం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మోటకొండుర్ మండలం చాడ గ్రామానికి చెందిన సలేంద్ర పూజకు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో మొదటి కాన్పు కోసం జిల్లా ఆసుపత్రి భువనగిరికి వచ్చారు. అక్కడ ఆసుపత్రి సిబ్బంది పరీక్షించి ప్రసవం ఇబ్బంది అవుతుందని గాంధీ హాస్పిటల్ కి పంపించడం కోసం 108 కి కాల్ చేయడం చేయగా, వెంటనే 108 బీబీనగర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని పేషంట్ ను భువనగిరి హాస్పిటల్ నుంచి గాంధీ హాస్పిటల్ కి వెళ్ళే మార్గమధ్యలో టోల్ గేట్,బీబీనగర్ మధ్యలో పురటి నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటీ రవికుమార్ ఆమెకి డెలివరీ చేశారు. ఆమె పండంటి కవల పిల్లలకు (ఒక మగ బిడ్డ, అడ బిడ్డ) జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు. అంబులెన్సు లోనే సుఖ ప్రసవం చేసిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులందరూ ప్రశంసించి అభినందించారు. కాన్పు తరువాత మెరుగైన వైద్యం కోసం తల్లి, కవల పిల్లలు ఇద్దరిని భువనగిరి హాస్పిటల్ కి తరలించిన 108 సిబ్బంది ఈఎంటీ రవికుమార్, పైలట్ సాగర్ నాయక్ లకు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా పంచతనయ రామలింగేశ్వర స్వామి కల్యాణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండలంలోని గౌస్‌నగర్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పంచతనయ రామలింగేశ్వరస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని వాడవాడల ఊరేగించారు. అన్నదాత భూషబోయిన లింగమ్మ కిష్టయ్య యాదవ్, గురుస్వామి భూషబోయిన నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ యూత్ మాజీ అధ్యక్షులు మాట్లాడుతూ పాక జహంగీర్ యాదవ్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా గ్రామస్తులు సహకారంతో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదానం నిర్వహించిన లింగమ్మ కిష్టయ్య దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాముల బృందం సభ్యులు రాగిరి బాలరాజు గౌడ్, బోడ పట్ల మోహన్ రెడ్డి, రాగిరి పాండుగౌడ్, భూషబోయిన చిన్న నరసింహ యాదవ్, ఈర్ల భాస్కర్, భూష బోయిన సాయి, రాళ్ల బండి శేఖరా చారి, గుండు హరినాథ్ రెడ్డి, చీర్కా సుదర్శన్ రెడ్డి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రధాని మోదీ ఉమెన్స్ డే కానుక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రధాని నరేంద్ర మోదీ ఉమెన్స్ డే సందర్భంగా కానుక ప్రకటించారని బీజేపీ జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన అన్నారు. శనివారం స్థానికంగా మాట్లాడుతూ నారీ శక్తికి ఉపయోగకరంగా దేశవ్యాప్తంగా కొన్ని కోట్ల కుటుంబాలపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గించేలా గ్యాస్ సిలిండర్ పై రూ.100 తగ్గించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన కింద రూ.300 రాయితీ, గత ఏడాది రక్ష బంధన్ సందర్భంగా రూ.200 తగ్గించిన విషయాన్ని గుర్తుచేశారు.

చింతచెట్టుపై నుంచి కిందపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-రాజపేట



చింతచెట్టు పై నుండి కిందపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని పారుపల్లి గ్రామంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కదారి పర్వతాలు(50) చింత చెట్టు ఎక్కి చింతకాయను కోస్తుండగా కాలుజారి కిందపడ్డాడు. చికిత్స నిమిత్తం వెంటనే భువనగిరి ఏరియా హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. అతని మృతి పట్ల పారుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



మహిళలు ఉన్నత స్థితికి చేరుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి



మహిళలు రాజకీయాలలో ఉన్నత స్థితికి చేరుకున్నప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కాల్యా స్వాతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో ఎస్ ఎల్ ఎం ఎస్ ఫంక్షన్ హాల్‌లో మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, మహిళా సీనియర్ నాయకులు మాటూరి యక్షాలు, లక్ష్మీ నాయక్, మండల అధ్యక్షురాలు రజిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పావని, తదితరులు పాల్గొన్నారు.



సోమేశ్వరాలయాన్ని దర్శించుకున రిటైర్డ్ ఏసీపీ యాదయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక లో శ్రీ చండిక సహిత సోమేశ్వర ఆలయం,శ్రీ గొల్లకేతమ్మ మేడలదేవి- కుషంగల మల్లికార్జున స్వామి ఆలయాలన్ని రిటైర్డ్ ఏసీపీ యాదయ్య శుక్రవారం రాత్రి దర్శించుకున్నారు. శివరాత్రి పురస్కరించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ చైర్మెన్ గంగుల ఎల్లయ్య ఆయన్ను ఘనంగా స్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం సిద్ధులు ,తుంగ కుమార్ ,గంగుల శ్రీనివాస్, గంగుల ఎల్లయ్య, రాజబోయిన కొండల్, చిరబోయిన జగతయ్య ,తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ కో-ఆపరేటివ్ డాటా బేస్ పోర్టల్ ప్రారంభంలో డీసీసీబీ చైర్మెన్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి న్యూఢిల్లీలోని కేంద్రమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ కో-ఆపరేటివ్ డేటాబేస్ పోర్టల్‌లో పాల్గొన్నారు.సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో చేపడుతున్న రైతు సేవా కార్యక్రమాల గురించి తెలిపారు. పలువురు ప్రముఖులు ఆయన అభినందించారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-భువనగిరి

వంటగ్యాస్ సిలిండర్‌పై మరో వందరూపాయలు తగ్గించడాన్ని హర్షిస్తూ బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురిచంద్ర ఆధ్వర్యంలో శనివారం స్థానిక వినాయక చౌరస్తాలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్షాబంధన్ సందర్భంగా నరేంద్ర మోడీ వంట గ్యాస్ పై రూ.200 తగ్గించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆరు నెలల గడువులోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మరో వందరూపాలు తగ్గిస్తూ మహిళల సాధికారిక కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బలరాం , జిల్లా కార్యదర్శి వైజయంతి, కే.లక్ష్మిరాణి, రాంరెడ్డి, రమ కనకమ్మ, తిరుమల, చంద్రకళ పాల్గొన్నారు.

ఘనంగా నల్ల వీరభద్రేశ్వర స్వామి రథోత్సవం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పట్టణ కేంద్రంలోని శ్రీ నల్ల వీరభద్రేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేల తాళాలతో స్వామివారినీ మున్సిపల్ పురవీధుల్లో రథంపై ఊరేగించారు, అనంతరం కవిడె ఐలయ్య ,ఇందిరా, కుమారులు రాజశేఖర్ మణికంఠ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి యాదవ్,కౌన్సిలర్ మోటె రజిత రాజు, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భారత లవ్ కుమార్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గునిగంటి వెంకటేష్ గౌడ్, కొండా శివకుమార్,101 యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చేరాల సుధీర్ కుమార్,అధ్యక్షులు వంగూరి బాలకృష్ణ,ఉపాధ్యక్షులు దొడ్డమోని సురేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి వంగూరి సతీష్, కోశాధికారి వంగూరి శంకర్,సహకారదర్శి చేరాల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు. పోచంపల్లి పరిధిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం ప్రారంభించారు. ఆయన్ను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ దేవాలయ చైర్మన్ కుడికాల బిక్షపతి పొట్ట బత్తిని యాదగిరి సన్మానించారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-బీబీనగర్

మండల పరిదిలోని మహదేవపూర్ గ్రామంలో గల అక్కన్న-మాదన్న ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండవ రోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోట్టోళ్ల శ్యామ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా శ్యామ్ గౌడ్ సహకారం తో చేపట్టిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి పురాతన మైన ఈదేవలయం ఎంతో చరిత్ర గలదని ఇట్టి దేవలయ రాష్ట్ర వ్యాప్తంగా చెప్పుకునేలా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.దేవలయ అబివృద్ధి కోరకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. అనంతరం ఉత్సవకమిటి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దండం ప్రభకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గాండ్ల రమేష్, బొమ్మగోని వంశీ, మూల స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

10 తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-భువనగిరి



స్థానిక సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు సందర్భంగాఉపాధ్యాయులు ఉమామహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు. ప్రధాన వక్త సంగరాజు శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఈ పరీక్ష సమయంలో దాదాపు 7 గంటలు నిద్ర, 14 గంటలు చదవడానికి సమయాన్ని కేటాయించాలని సూచించారు. విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ జీవితం చాలా విలువైనదని అలాంటి దానిలో ఈ మధ్యలో కొంత మంది ఒత్తిడికి గురి అవుతున్నార కాబట్టి ఎలాంటి సమస్యలైన కొద్దిగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటే సక్సెస్ అనేది ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూరో కిడ్జ్ ప్లే స్కూల్ కరపత్రాలను విడుదల చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల పురేంధర్ రెడ్డి, డి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ అపర్ణ, స్వాతి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళలకు సన్మానం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని మునిపంపుల గ్రామ మాతృమూర్తులను వివిధ రంగాలలో విశిష్ట సేవలు చేసిన మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు, యువజన కాంగ్రెస్ శక్తి సూపర్ షి నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి గాదె శోభారాణి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ మహిళలు నిరంతరం శ్రమజీవులని అన్నారు. అలుపెరగకుండా కుటుంబ పోషణ కోసం శ్రమ చేస్తూనే ఉంటారన్నారు. వారిని సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. అనంతరం అయ్యాడపు కవిత సమకూర్చిన బహుమతులను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రామ శాఖ అధ్యక్షురాలు సద్దల మంగమ్మ, మహిళా మాజి సర్పంచ్లు దేవీరెడ్డి సవిత్రమ్మ, దోగిపర్తి పద్మ కూనూరు రాములమ్మ, మహిళా మాజీ వార్డు సభ్యులు తొలుపునూరి అపర్ణ, జంపాల అండాలు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పారిశుధ్య కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

పూర్ణగిరి దేవాలయంలో బూడిద బిక్షమయ్య గౌడ్ పూజలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండలంలోని నమత్‌పెల్లి గ్రామంలో స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ చైర్మెన్ అతికం లక్ష్మీనారాయణ గౌడ్ స్వాగతం పలికి, అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి ఉపాసకులు బత్తిని రాములు గౌడ్, ఆలయ పూజారి పవన్ కుమార్ , భక్తులు జంగారెడ్డి, యాదగిరి పల్లి గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

వేసవి కాలంలో ఆరోగ్యంగా ఉండాలి

- కొదారి వెంకటేష్ సామాజిక కార్యకర్త

నవతెలంగాణ-భువనగిరి

వేసవి కాలంలో ప్రజలు , ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త కొదారి వెంకటేష్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో ఎంఆర్‌పిఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రజలు, ప్రయాణికులు వేసవికాలం లో ఆరోగ్యాన్ని హాని కలిగించే కూల్ డ్రింక్స్, ఐస్ క్రీం లాంటి వాటి జోలికి వెళ్లకుండా మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ లాంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బస్ స్టేషన్ మేనేజర్ రత్నయ్య, కంట్రోలర్ సుధాకర్ రెడ్డి, వంగపల్లి యువసేన నాయకులు శ్రీధర్, ఆర్టీసీ సిబ్బంది వెంకటేష్, మురళి పాల్గొన్నారు.

రవన్న సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



భారత విప్లవ ప్రజాయుద్ధ పంథా లో సుదీర్ఘ కాలం కొనసా గిన రవన్న (రాయల సుభాస్ చంద్రబోస్) ప్రజా సేవలో చిరస్మరణీ యమని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. రవన్న వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలభై సంవత్సరాలు అజ్ఞాతవాసంలో ఉండి,పీడిత ప్రజల విముక్తి కోసంపోరాడిన మహోన్నతమైన విప్లవ కమ్యూనిస్టు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి, ఇక్కిరి కుమార్,చిర బోయిన కొమురయ్య,వగ్గు మల్లయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, పాకాల నరేష్,తమ్మడి రమేష్,కుండే బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్



పట్టణ కేంద్రంలోని చిన్న కొండూర్ రోడ్డు, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం పక్కన ఏర్పాటు చేసిన చలివేంద్రంను శనివారం మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాంపల్లి రాజయ్య సావిత్రమ్మ ల జ్ఞాపకార్థం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్, అధ్యక్షులు కటకం ప్రశాంత్, కార్యదర్శి కొసునం రామ్ రెడ్డి, కోశాధికారి తిరందాసు జగన్, నాయకులు గోశిక కరుణాకర్, మోగుదాల రమేష్ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి భాస్కర్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, చిలువేరు మంగయ్య, పోలోజు శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | మార్చి 10, 2024 | www.navatelangana.com



దేవాలయ అభివృద్ధికి విరాళం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని రామదాసు తాండ గ్రామ మాజీ సర్పంచ్ మెగావత్ నీల రవినాయక్ మండల కేంద్రంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వర దేవాలయ అభివృద్ధి కోసం శనివారం రూ.50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు.

పుస్తెలతాడు అపహరణ

నవతెలంగాణ -భువనగిరి రూరల్

పుస్తెలతాడు అపహరించుకుపోయిన సంఘటన మండల పరిధిలోని జమ్మాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..జమ్మాపురం గ్రామానికి చిన్న బత్తిని లూసమ్మ ఇంటి నుంచి బయలుదేరి బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రికి వెళ్తున్నది. మార్గమధ్యలో జమ్మాపురం స్టేజి వద్ద బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు సుమారు రెండున్నర తులాల పుస్తెలతాడు లాక్కెళ్లారు. లుసమ్మ కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతు న్నట్లు రూరల్ ఎస్సై వి సంతోష్ కుమార్ తెలిపారు.

ఫసల్ బీమాతో... రైతులకు భరోసా



- ప్రధాన మంత్రి ఫసల్ బీమాలోకి రాష్ట్ర ప్రభుత్వం
- రైతులకు ఉచితంగా బీమా ప్రీమియం
- వానాకాలం నుండి అమలు చేయాలని ప్రభుత్వ నిర్ణయం
- జిల్లాలో 2.90 లక్షల మంది రైతులకు చేకూరనున్న లబ్ధి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రైతులపై ప్రకృతి ఎప్పుడు కరుణ చూపుతుందో.. పగబడుతుందో తెలియదు.పంటలు సాగు చేసుకున్న తరవాత చేతికొచ్చేదాకా ఆందోళనగానే ఉంటుంది.ఓ పక్క అనావృష్టి, మరో పక్క అతివృష్టి అన్నదాతలకు కడగళ్ల మిగులుస్తాయి. దీంతో రూ. వేలల్లో పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితులు దాపురిస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వచ్చే పంటకాలం నుంచి పీఎం ఫసల్ బీమా యోజనలో చేరేందుకు నిర్ణయించింది.

వ్యవసాయదారితంగా సూర్యాపేట జిల్లా...

సూర్యాపేట వ్యవసాయాధారిత జిల్లా కావడంతో ముఖ్యంగా వరి, పత్తి, మొక్క జొన్న, జొన్న, కందితో పాటు కూరగాయ పంటలు సాగు చేస్తుంటారు. ప్రకృతి విపత్తులతో నష్టం వాటిల్లితే పెట్టిన పెట్టుబడులను రాబట్టుకునేందుకు అన్నదాతలు బీమా చేసుకుంటారు. గతంలో 2016 నుంచి 2020 వరకు రాష్ట్రం ఫసల్ బీమా పథకంలో భాగంగా ఉండేది. అప్పుడు చాలా మంది రైతులు ప్రీమియం చెల్లించారు. ఆ తరవాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకంలో నుంచి వైదొలిగారు. ఇప్పుడు మళ్లీప్రధాన మంత్రి ఫసల్ బీమాలో రాష్ట్ర ప్రభుత్వం చేరాలని నిర్ణయించడంతో జిల్లాలో వేలాది మంది రైతులకు ప్రయోజనం కలగనుంది.ప్రస్తుత ఎండాకాలం లో 3,84,567 ఎకరాల్లో సాగు..జిల్లాలో 2.90లక్షల మంది రైతులున్నారు. ప్రస్తుత ఎండాకాలం సీజన్లో 3,84,567 ఎకరాల్లో పంటలు వేశారు.గతేడాది ఇదే సీజన్లో 4.50లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఏప్రిల్, మే నెలల్లో వరి పంట చేతికి వస్తున్న సమయంలో వడగళ్ల వాన కురవడంతో వేలాది ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లింది. 33,264 మంది రైతులు నష్టపోగా.. 32,718 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వరి నేలరాలి రూ. లక్షల్లో నష్టపోయారు. ప్రస్తుతం ఫసల్ బీమాలో చేరడంతో రైతులకు మేలు కలగనుంది. వానలు, వడగళ్లతో పంటలు నష్టపోతే బీమా చేసుకున్న వారికి ఉపయోగకరంగా ఉంటుంది.

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ముఖ్యాంశాలు ఇలా..

ప్రభుత్వ రాయితీపై గరిష్ట పరిమితి లేదు.ఈ పథకంలో రైతులు అతి తక్కువ ప్రీమియాన్ని చెల్లిస్తారు.ఆహార ధాన్యాలు లేదా నూనెగింజలకు ప్రతి సీజనకు ఒకే ప్రీమియాన్ని నిర్ణయించింది.ఈ ప్రీమియం ఖరీఫు లో 2 శాతం నిర్ణయించగా, రబీకి 1.5 శాతంగా నిర్ణయించారు.పంట నష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం మొత్తాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు.పొలంలో ఉన్న పంటకు జరిగిన నష్టంతో పాటు విత్తులు లేదా నాట్లు వేయలేకపోవడం, పంట కోత తర్వాత జరిగే నష్టాలకూ బీమా వర్తిస్తుంది.వరదముంపు వంటి విపత్తులకు వర్తిస్తుంది.అంతేకాదు క్లెయిమ్ సెటిల్ కోసం పంటనష్టాన్ని వేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడతారు.అంచనా స్మార్ట్‌ఫోన్ల ద్వారా పంట కోత సమాచారాన్ని ఫొటోలు తీసి, అప్లోడ్ చేస్తారు.బ్యాంకు రుణాలు తీసుకున్న వారు పంట బీమా ప్రస్తుతం తప్పనిసరి.వచ్చే మూడేళ్లలో మొత్తం పంటల విస్తీర్ణంలో బీమా కవరేజీని 50 శాతానికి పెంచనున్నారు.రాష్ట్రం మొత్తానికి ఒక బీమా కంపెనీ ఉంటుంది.విపత్తులతో జరిగే నష్టానికి, కోతల తర్వాత జరిగే నష్టానికి పొలం స్థాయిలో అంచనా వేస్తారు.భారత వ్యవసాయ బీమా సంస్థతో పాటు ప్రైవేట్ బీమా కంపెనీలూ ఈ పథకాన్ని అమలు చేస్తాయి.

సంబంధిత సమాచార ప్రణాళిక..

ప్రధానమంత్రి పంట బీమా పథకం పథకం కింద ఖరీఫ్ ఆహార ధాన్యాలు లేదా నూనెగింజల పంటలకు ప్రభుత్వాలు నిర్ణయించిన ప్రీమియంలో రైతులు కేవలం 2 శాతం చెల్లిస్తే సరిపోతుంది.అలాగే.రబీ ఆహారధాన్యాలు లేదా నూనెగింజల పంటలకు ప్రభుత్వాలు నిర్ణయించిన ప్రీమియంలో రైతులు కేవలం 1.5 శాతం చెల్లిస్తే చాలు.ప్రీమియంలో మిగతా మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయి.ఈ బీమాతో రైతులకు ఎంతో మేలు..మోతే మండలం తుమ్మల పల్లి గ్రామం రైతు చల్లా వెంకయ్య..ఫసల్‌బీమా పథకం రైతులకు ఎంతో మేలు కలిగిస్తుంది.పండించిన పంటలు చేతికి వచ్చేదాకా అనుమానంగానే ఉంది.ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కండ్ల ముందే దెబ్బ తింటుంటే ఏమీ చేయ లేని దుస్థితి నెలకొంది.అదే ప్రతిరైతు పసల్ బీమా చేసుకుంటే రైతులకు ఎంతో దీమాగా ఉంటుంది.

మునగాలను కరువు మండలంగా ప్రకటించాలి

నవతెలంగాణ-మునగాల



వర్షాలు లేక తీవ్ర కరువుతో అల్లాడుతున్న మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.పార్టీ నాయకులు ఎస్‌కె సైదా అధ్యక్షతన శనివారం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వర్షాలు కరువై సాగర్ నీటి విడుదల లేక బోర్లు,బావుల కింద సాగు చేసిన వరి పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఇంకా మండలంలోని నాన్ ఆయకట్టు గ్రామాలకు కూడా ఎస్ఆర్ఎస్‌పీ నీరందక రైతుల పంటల నిలువునా ఎండిపోయాయని గుర్తుచేశారు.ఎండిన వరి పంటలకు రూ.20వేల చొప్పున ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.ఈ ఏడాది రైతులను కరువు వెంటాడి దివాళా తీయించిందన్నారు.ఎకరానికి రూ.25 నుంచి రూ.30వేల వరకు వ్యవసాయ పెట్టుబడులు పెట్టి రైతులు నష్ట పోయారని గుర్తుచేశారు. రైతులను ఆ దుకునే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇంకా ప్రభుత్వం గృహ జ్యోతి పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఉచిత విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.కొత్తగా దరఖాస్తులు ఇచ్చేందుకు ఎంపీడీఓ కార్యాలయానికి రావాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అలా కాకుండా గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శుల ద్వారా దరఖాస్తులు స్వీకరించే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, బచ్చలకూర స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న,దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి,దేశిరెడ్డి జ్యోతి,వెంకటాద్రి, బోళ్ళ కృష్ణారెడ్డి, మంగయ్య,ఆరె రామకృష్ణారెడ్డి, అనంతు గురవయ్య సుంకరి పిచ్చయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు నవసమాజ నిర్మాతలు



- రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థులు నవ సమాజ నిర్మాతలని బీఆర్ ఎస్ సీనియర్ నేత, నల్లగొ ండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ పట్టణ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్యాలిగ్రఫీ పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానంలో కె.ఐశ్వర్య (ఆదిత్య హై స్కూల్), ద్వితీయ స్థానంలో నిహారిక శర్మ (లిటిల్ ఫ్లవర్ హై స్కూల్), తృతీయ స్థానంలో ఎస్.కే. ఫైజా (ఎస్.ఆర్. డీజీ స్కూల్), కన్సోలేషన్ బహుమతికి సీ హెచ్ నాగుల మీరా (నేతాజీ మెమోరియల్ హై స్కూల్), చిత్రలేఖనంలో పోటీలో కే. హేమాంజలి (మిర్యాలగూడ హై స్కూల్), క్యాలీగ్రఫీ టెస్ట్ లో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కు చెందిన నాలుగో తరగతి విద్యార్థిని షేక్. ఫైజా అమాన్ ప్రథమ స్థానంలో నిలిచారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయన్నారు.. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలను, పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేణు, శ్రీపతి శ్రీనివాస్, సోమేష్, సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌సీ ఏరియర్స్ ,పెండింగ్ డీఏ వెంటనే చెల్లించాలి



- డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య

నవతెలంగాణ-నకిరేకల్

ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. సోమయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి. వెంకటేశం అధ్యక్షతన ఆ సంఘం నకిరేకల్ జోనల్ శాఖ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మరో విడత డీఏ ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే మంజూరు చేయాలన్నారు. విద్యా సంవత్సరం ముగుస్తున్నందున మండల రిసోర్స్ కేంద్రాలకు చెల్లించాల్సిన గ్రాంట్స్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్షిదు మియా, వెంకులు, జిల్లా కార్యదర్శి ఎం నాగయ్య, నకిరేకల్, శాలిగౌరారం మండల బాధ్యులు యాకూబ్ అలీ, నరసింహ, నరేష్, సైదులు, భూపాల్, మహేష్, జిల్లా పూర్వ అధ్యక్షులు ఎస్. విద్యాసాగర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



శివుని అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

నవతెలంగాణ-కేతపల్లి

పరమశివుని అనుగ్రహంతో ప్రజలు ఎల్లవేళలా సుభిక్షంగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని ఇనుపాముల గ్రామంలో పచ్చలపార్వతి సోమేశ్వర స్వామీ దేవస్థానం లో మహాశివరాత్రి సందర్భంగా శనివారం శ్రీ పార్వతి పరమేశ్వర కల్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయం పునర్నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి పుష్పక్క శివాలయం చైర్మెన్ తిరుగుడు జితేందర్, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ ఇనుపాముల ఎంపీటీసీ బొజ్జ సుందర్, శివాలయం ధర్మకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

నేడు కొండమల్లేపల్లిలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ జిల్లా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప ఊటుకూరి వేమన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం లో జరగబోయేటటువంటి పలు అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాల శంకుస్థాపనలు చేయనున్నట్టు పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



చేనేత సమస్యలను పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చేనేత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు కందగట్ల బిక్షపతి మాట్లాడారు. చేనేత కార్మికుల పెండింగ్ పథకాలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నరసింహ, వనం ధనంజయ, గోశిక స్వామి, గంజి మురళీధర్, పున్న వెంకటేశం, కాటబత్తిని భీమయ్య, బత్తుల చంద్రయ్య, వనం వైకుంఠం, దోర్నాల సత్తిబాబు, గోశిక చక్రపాణి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



రవన్న వర్ధంతి

నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) ఎనిమిదవ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి మాట్లాడారు. చిన్న వయసులోనే దోపిడీ పీడన అసమనతలు నిర్మూలించాలని ఎర్రజెండా వెలుగులో వ్యవసాయక విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని కొనసాగించాలని అజ్ఞాత దళంలో చేరాడని పేర్కొన్నారు. అనేక నిర్బంధాలను, ఎన్‌కౌంటర్లను ఎదుర్కొని నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు విప్లవ కమ్యూనిస్టు నాయకుడిగా జీవించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మామీడోజు వెంకటేశ్వర్లు, పసుపులేటి సోమయ్య చెరకు సైదులు, పిట్టల అనిల్ పాల్గొన్నారు.



కమనీయంగా శివపార్వతుల కల్యాణం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని బట్టుగూడెం గ్రామంలో వెలసిన శ్రీ ఇష్టకామేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా శనివారం రెండవ రోజు శివ పార్వతుల కల్యాణం కమనీయంగా జరిపారు. నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న కబడ్డీ పోటీలు సాయంత్రం ఆరు గంటలకు ఫ్లెడ్ లైట్ల వెలుతురులో అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. మండల ఆర్య వైష్యుల సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు, అర్య వైశ్య సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని సుబ్బారెడ్డి గూడెంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్నసీసీరోడ్డు నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగాకాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు మంద సైదులు, తిప్పన రవీందర్ రెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు . ఈ కార్యక్రమంలో వంగాల కృష్ణారెడ్డి, ఇంద్రపల్లి గురువయ్య, రెడ్డపుంగ రమేష్, సతీష్, కూరాకుల నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది జనార్దన్ రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని మొగిలిపాకకు చెందిన వట్టిపెల్లి యాదయ్య గౌడ్ శనివారం మృతిచెందాడు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో బిక్షపతి, రమేష్, శంకరయ్య, విష్ణు చారి, బిక్షపతి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | మార్చి 10, 2024 | www.navatelangana.com

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

- నాలుగు తులాల బంగారం అపహరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన శనివారం వెలుగు చూసింది. వన్ టౌన్ సీఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం....హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన కసిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ నెల 7న కుటుంబం తో సహా తిరుపతి కి వెళ్లారు. దైవ దర్శనం అనంతరం శనివారం ఉదయం ఇంటికి వచ్చే సరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లో బీరువా తెరిచిన దొంగలు అందులో దాచి ఉంచిన 4తులాల బంగారు నగలు ఎత్తు కెళ్ళినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నల్గొండ నుంచి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ బృంద సభ్యులు ఆధారాలు సేకరించగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అలరించిన చిన్నారుల భరతనాట్యం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని కుర్రారం గ్రామంలో నిర్వహించిన భరతనాట్యం గ్రామస్తులను అలరించింది. నృత్యం చేసిన చిన్నారులను నగదు పురస్కారంతో శనివారం అభినందించారు. మహా శివరాత్రి ఉత్సవాలు సంధర్భంగా గ్రామం లోని శ్రీ త్రిలింగ బసవేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో శుక్రవారం రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, దాతలు ,అందించిన విరాళాలతో అన్నవితారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో భరత నాట్యం నిర్వహించిన చిన్నారులు అక్షయ , జోష్ణ ప్రదర్శనకు రోండ్ల రాంరెడ్డి చిన్నారులకు ఇరువురికి రూ. 2000, బూత్కురి నర్సింహరెడ్డి ఇరువురికి రూ.1000 బహుకరించి అభినందించారు. ఇలాంటి నాట్యం కనుమరుగైతున్న రోజుల్లో చిన్నారులకు భరతనాట్యం నేర్పించి వీరిని ప్రోత్సహించిన తల్లిదండ్రులనుపలువురు ప్రశంసించారు .



'విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి'

నవతెలంగాణ-నూతనకల్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్, మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఐఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన నాగార్జున ఉన్నత పాఠశాల పదవ తరగతి వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.నైపుణ్యం ఎవరి సొంతం కాదని దానికి పేదరికం అసలే అడ్డు కాదన్నారు.మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేపర్ బాయ్ నుండి ప్రముఖ శాస్త్రవేత్తగాను దేశంలో అత్యున్నత పదవి రాష్ట్రపతిగా పదవులు పొందారన్నారు.అతని జీవితాన్ని నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొవాలని కోరారు. కష్టపడి చదివి పదవతరగతిలో వార్షిక బోర్డు పరీక్షలలో 10 జీపీఎ సాధించిన ప్రతి విద్యార్థికి రూ.10వేలను ప్రోత్సాహక బహుమతిగా అందజేస్తామని ప్రకటించారు.అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు పలువుర్ని అల్లరింపజేశాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి బిక్కిరామన్న,రాజేశ్వరి, యశ్వంత్, వీరన్న మతీన్, సాయిరాం, శ్రీలత,మౌనిక, రాజేశ్వరి, నవ్య ,యాశ్విన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భరోసా సెంటర్ ద్వారా మహిళలకు న్యాయం

- మహిళ సాధికారతకు అధిక ప్రాధాన్యత
- ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి
- భరోసాకేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



మహిళల ఫిర్యాదులపై సత్వరమే స్పందించి భరోసా కేంద్రం ద్వారా న్యాయం జరగాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాదఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు.శనివారం స్థానిక సువెన్ ఫార్మా కంపెనీ ప్రక్కన పోలీసు శాఖ, సువెన్ ట్రస్ట్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బరోసా సెంటర్, షీ టీమ్స్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించి మాట్లాడారు.భరోసా సెంటర్ల ఏర్పాటు చేసిన పోలీసు శాఖ, భాగస్వామ్యమైన సువెన్ ఫార్మాను మంత్రి అభినందించారు.మహిళలు, బాలలపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహిళా రక్షణ చట్టాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి నిర్మూలనలో కటినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. మహిళలపై వేధింపులు, హత్యాచారం, దాడులకు, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లకు ఒకే చోట కేసుల నమోదు, వైద్య, న్యాయ, మానసికధైర్యం, అవసరమైన పిల్లలకు విద్యా వసతి, పునరావాసం, కౌన్సెలింగ్ ఇవ్వడం, కోర్టుల విషయాలు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ భరోసా సెంటర్‌ను ఏర్పాటు చేయడం అనే ఆలోచన చాలా మంచి ఆలోచన అని స్పష్టం చేశారు. ఈ ఏర్పాటు ఆలోచన చేసిన పోలీసు శాఖను, భాగస్వామ్యమైన సువెన్ ఫార్మా ట్రస్టును అభినందించారు.మహిళల రక్షణలో పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మహిళలను, బాలలను వేదించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. భౌతిక దాడులను, హత్యాచారం దాడులను అడ్డుకోవడం మన అందరి బాధ్యత, వేదింపులకు సంభందించి ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. బరోసా సెంటర్, షీ టీమ్స్ పని తీరు, చట్టాల అమలుపై గ్రామాల్లో అవగాహనా కల్పించాలని సూచించారు.జిల్లాలో గంజాయి రవాణా, అమ్మకాలను నిరోధించడంలో పోలీసు శాఖ నిరంతర కృషి చేయాలని కోరారు.గాంజా ములాను గుర్తించి పూర్తి స్థాయిలో అరికట్టాలని, గంజాయి రహిత జిల్లాగా, గంజాయి రహిత రాష్ట్రంగా చేయడంలో బాగా పని చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే భరోసా సెంటర్ ఏర్పాటు లక్ష్యం, ఉద్దేశం గురించి వివరించారు.దేశంలోనే మొదటిసారిగా రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో భరోసా సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. మహిళల రక్షణగా, పిల్లలపై లైంగిక దాడుల నివారణ, నిరాదరణకు, దాడులకు గురైన మహిళలకు, పిల్లకు అండగా ఉండడం ఒకేచోట అవసరమైన అన్ని సహాయాలు అందించడమే లక్ష్యమన్నారు. కేసులో నేరస్తునికి శిక్ష పడే వరకు, కేసు ముగిసే వరకు సపోర్ట్ పర్సన్, లీగల్ అడ్వైసర్, మెడికల్ ఆఫీసర్ అందుబాటులో ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, కలెక్టర్ వెంకట్రావు,మాజీమంత్రి దామోదర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ పద్మ, సువెన్ యాజమాన్యం,కాంగ్రెస్ నాయకులు సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్‌రెడ్డి, డీడబ్ల్యూఓ వెంకటరమణ,డీసీపీఓ రవికుమార్,డీఎస్పీ రవి, బరోసా సెంటర్ సిబ్బంది,యసై మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రికి ప్రతిష్ఠా ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ప్రధాన రహదారిపై గల కోదండ రామాలయాన్ని పునర్‌నిర్మించి ఈ నెల 20న విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా, నాగబండి రంగనాథులు, పౌరసరఫరాల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను శనివారం అందజేశారు.పునర్ నిర్మితమైన ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయపూజారులు ఘనస్వాగతం పలికారు.ధర్మకర్తలు మంత్రిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.16 నుండి 20 వరకు జరిగే ప్రతిష్ఠామహోత్సవాలను మంత్రికి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రతిష్ఠనిర్వహణ కమిటీ పైడిమర్రి వెంకటనారాయణ, పైడిమరి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు, మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల, ఎంపీపీ మల్లెల రాణి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లిచందర్‌రావు, నాయకులు వంగవీటిరామారావు, పాండురంగారావు, వెంపటి వెంకటేశ్వరరావు, గరినే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- అన్ని ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కల్పన
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక జీజీహెచ్ ఆసుపత్రి ఆవరణలో నిర్మాణ పనులు చేపట్టనున్న సూపర్ స్పెషలిటీ, టీచింగ్ ఆస్పత్రి స్థల పరిశీలనను తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు, మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌తో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని పేర్కొన్నారు.విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని అన్ని ఆస్పత్రుల్లో వైద్యుల కొరత లేకుండా అలాగే మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.సర్వే నెం. 765 అండ్ 766 లో గల 5 ఎకరాల 8.5 గుంటల స్థలం లో రూ.190.50 కోట్లతో చేపట్టే సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి, టీచింగ్ ఆస్పత్రి పనులను సత్వరమే చేపట్టాలని డీజేపీఆర్ కనస్ట్రక్షన్ అధిపతి శశిభూషన్‌ను అలాగే సంబంధిత ఇంజనీర్లను మంత్రి ఆదేశించారు.పక్కనే ఉన్న పాత పాలిటెక్నిక్ కళాశాల వివరాలను ఆడిగి తెలుసుకొని తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జీజీహెచ్ పర్యవేక్షకులు డాక్టర్ మురళీధర్‌రెడ్డి,డీఎంహెచ్ఓ కోటాచలం, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, ఈ. ఈ ఎంఏ అజీజ్, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఎస్పీ రవి తదితరులు పాల్గొన్నారు.

గుర్రం లక్ష్మారెడ్డి సౌజన్యంతో భక్తులకు అన్నదానం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి శ్రీ భవానీ శంకర స్వామి ఆలయం వద్ద అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి సంయుక్తల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రేపాక ప్రదీప్ రెడ్డి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్,రేపాక సందీప్ రెడ్డి, దేశబోయిన సూర్య నారాయణ, జంగం శంకరయ్య, సిరికొండ జహంగీర్, రేపాక శ్రీనివాస్‌రెడ్డి, పంతంగి రాజు, కందుల శ్రీను,కందుల మహేష్, చెవ్వ అశోక్, మార్క వెంకటేష్, బాలరాజు, చెవ్వ బిక్షపతి, పాల్వంచ గణేష్, బద్దం రవి శంకర్, సిరికొండ మల్లేష్, సిరికొండ బిక్షపతిపాల్గొన్నారు.

గృహ జ్యోతి దరఖాస్తులను గ్రామ పంచాయతీల వద్దనే స్వీకరించాలి

వలిగొండ: ఉచితవిద్యుత్ పథకంలో పేర్లు రాని లబ్దిదారులను ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరగకుండా గ్రామ పంచాయతీల వద్దనే స్పెషల్ అధికారుల ద్వారా దరఖాస్తులను స్వీకరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎంపీడీవో ఆఫీస్ దగ్గరనే దరఖాస్తులను స్వీకరించాలని పద్ధతి ద్వారా గ్రామాల నుంచి లబ్దిదారులు ఎండాకాలం కావడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతూ మండల కేంద్రానికి రావాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎక్కడికక్కడ గ్రామపంచాయతీల వద్దనే ఇటీవల నియామకం చేసిన స్పెషల్ అధికారులకు దరఖాస్తులను స్వీకరించే బాధ్యత అప్పజెప్పాలని కోరారు. అదేవిధంగా ఇటీవల కరువుతో ఎండిపోతున్న పంట పొలాలను వ్యవసాయశాఖ అధికారుల ద్వారా పరిశీలన జరిపించి నష్టపోయిన రైతులం దరికీ ఎకరానికి రూ. 20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఎండిన పంట నష్టం అంచనా వేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఎండిన పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ మండలంలోని అప్పాజీపేట, కంచనపల్లి, అనంతరం, కొత్తపల్లి, జి.చెన్నారం గ్రామాల్లో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సాగుచేసిన పంట పొలాలు తమ కళ్ళముందే చేతికొచ్చే సమయంలో ఎండిపోయిన పొలాలను చూసి రైతులు అనేక ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితిలో రైతులు నిబ్బరంగా ఉండాలని రైతులను కోరారు. విపత్కర సమయాలలోనే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలు నివారణ కోసం ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే నష్టపోయిన పొలాలను పర్యవేక్షించిపంట నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారంగా ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ముందు చూపుతో వ్యవహరించి ఎస్ఎల్బీసీ కాల్వకు నీళ్లు వదిలినట్లయితే ఎంతో కొంత భూగర్భ జలాలు పెరిగి పంటలు ఎండిపోకుండా ఉండడానికి దోహదపడేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా రైతు ప్రభుత్వాలు అని చెప్పుకునే ఈ ప్రభుత్వాలు రైతుల పంటలను త్వరగా అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, రైతులు పోషబోయిన యాదయ్య, దేప రామకృష్ణారెడ్డి, పోషవోని మల్లయ్య, కేతిపల్లి యాదయ్య, కల్లూరి రాములు, పోలే తానేష బకరం చిన్న, కాసర్ల ముత్యాలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఖైతాపురం, ఎల్లగిరి ,తుఫ్రాన్ పేట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టర్నమెంట్‌ను చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి శనివారం ధర్మోజిగూడెం వద్ద ప్రారంభించారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ కి ప్రథమ బహుమతి దాతగా తాడూరి వెంకట్ రెడ్డి రూ.60వేలు, ద్వితీయ బహుమతి రిక్కల భాస్కర్ రెడ్డి రూ.30వేలు షీల్డ్ దాత సంగం గ్రూప్ ఆఫ్ మోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి స్పాన్సర్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల గ్రామాల మధ్య స్నేహభావం ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లగిరి, ఖైతాపురం మాజీ సర్పంచు లు రిక్కల ఇందిరసత్తిరెడ్డి ,గుడ్డేటి యాదయ్య ,టోర్నమెంట్ నిర్వాహకులు టీం యజమానులు మొహమ్మద్ ఇబ్రహీం,రిక్కల మహేందర్ రెడ్డి,వెల్మ రామలింగేశ్వర్ రెడ్డి,బాలగోని నరసింహ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





మారోజు చంద్రమౌళి ప్రథమ వర్ధంతి

నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మారోజు చంద్రమౌళి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆయన చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ శాలిగౌరారం మండలం గురజాల గ్రామానికి చెందిన చంద్రమౌళి ఎంపీటీసీగా, 2002 నుండి వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడిగా, 2007లో పేదల ఇండ్ల స్థలాల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఆ ప్రాంతంలో దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించారని పేర్కొన్నారు. పేద ప్రజల పక్షాన పోరాడుతూ వారి మన్ననలు పొందాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మాజీ ఎంపిటిసి ఒంటెపాక కృష్ణ, సిఐటియు నాయకులు సాకుంట్ల నరసింహ, పిఎస్ఎం మాజీ జిల్లా అధ్యక్షులు ఆదిమల్ల శ్రీను పాల్గొన్నారు.